Regd. No H 18.

విడి ప్రతి 0–30 పై.

శుక్రవారం 14–8–70

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 32

ఫ్యాన్సీ వెరైటీస్

తాపువీధి - నెల్లూరు.

మా వద్ద వెదురు సూటుకేసులు, ఫ్లయివుడ్ సూటుకేసులు, బేమ్బు కాంబ్ కేసులు, బా యి లె ట్ బాక్సు లు, మేలురకపు ప్రజా పేపర వస్తువులు, గాజులు మొద లగు పాత్రికరాలు సరసమైన ధర లకు విక్రయించబడును. అన్ని కొంటాయి వస్తువులే.

నెల్లూరు శ్రీ లీలామహల్లో

15–8–70 శనివారంనుండి

Secret File of Solmadrid

భయంకర మోసగాడు

కలర్ చిత్రము.

# రాష్ట్రంలో సిండికేటు– ఆశాభంగం కల్గిస్తున్న సంజీవరెడ్డిగారి వైఖరి

శాసనసభా సమావేశం ముగిసింది. పంచాయితీ సమితికి, జిల్లా పరిషత్తులకు కూడా ఎన్నికలు ముగిసాయి. ఇక రాజకీయ వేత్తలు పార్టీ కార్యకలాపాల్లో పడ్డారని చెప్పవచ్చును.

తిరుపతిలో త్రితంమాసం జరిగిన సిండికేట్ కాంగ్రెస్ నాయకుల సమావేశం, ఆంధ్రలో ఆపార్టీ కార్యకలాపాలకు జీవం పోయడానికి ఉద్దేశింపబడినదంటే అతిశయోక్తి కాదు.

భారత జాతీయ కాంగ్రెస్ లో చీలిక ఏర్పడినదైనా తర్వాతని కాలాకాలంగా రాజకీయ పరిశీలకులు ఊహిస్తుంటూనా వచ్చినప్పటికీ, నీలం సంజీవరెడ్డిగారి రాష్ట్రపతి పదవికి అభ్యర్థిత్వం గూర్చే చివరికి చీలిక ఏర్పడింది. అలాంటప్పుడు సంజీవరెడ్డిగారి స్వరాష్ట్రంలో సిండికేట్ సంస్థ పటుత్వంగా లేకపోవడం ఆయన తోటి నాయకుల్లో నిరాశను కలిగించింది. స్వరాష్ట్రంలో ఆయన అనుయాయుల్లోను, పరరాష్ట్రాల్లో సహచరుల్లోను కూడా ఈవిషయమై తీరని అసంతృప్తి ఏర్పడింది. ఎన్నిసార్లు పర్యటనా కార్యక్రమాలను ఏర్పాటుచేసినా, సంజీవరెడ్డిగారు ఉత్సాహం చూపకపోవడం, పాల్గొన్న ఒకటి రెండు పర్యటనల్లోకూడా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల, నాయకత్వంపట్లగల అసంతృప్తిని సమీకరించే విధంగాను, దానికొక రాజకీయ స్వరూపం ఇచ్చే విధంగాను ఆయన ప్రసంగాలు చేయకపోవడం, ఆయన అనుచరులకు చాలా ఆశాభంగాన్ని కలిగించింది. వీరిలో కొందరీ విషయాన్ని కామరాజ్ ప్రభృతులకి తెలియజేశారుకూడా.

తమిళనాడులో ప్రభుత్వ వ్యతిరేకత, పార్టీలో చీలిక వచ్చినప్పటికీ, సిండికేట్ కాంగ్రెస్ కామరాజ్ నాయకత్వాన కొత్త బలాన్ని పుంజుకుంది. గ్రామగ్రామం తిరిగి ఆయన చేసిన ప్రచారం, కార్యకర్తలను సమీకరించి వారికో కొత్త ఉత్సాహం, కార్యక్రమం, నినాదమిచ్చి ఆయన చేసిన కృషి ఫలితంగా పంచాయితీ ఎన్నికల్లో చెప్పుకో తగ్గ విజయాన్ని ఆయనపార్టీ సాధించింది, రాజకీయ పరిశీలకులందరిని ఆశ్చర్య పరచారు.

ఈ విషయాన్నే కామరాజ్ గారు స్వయంగా సంజీవరెడ్డిగారికి తెలియజేశారు. అంతేకాక ఆంధ్రలో సిండికేట్ సంస్థకు సంబంధించిన వ్యవహారాల బాధ్యతను సంజీవరెడ్డిగారు వహించకపోతే, తానే స్వయంగా ఆంధ్ర అంతటా పర్యటించ డానికి పూనుకుంటాననికూడా చెప్పారట.

తిరుపతి సమావేశం జరిగి నాలుగు వారాలైనా సంజీవరెడ్డిగారిలో ఇంతవరకు సంచలనం కలిగినట్లు కనిపించదు. గ్రామస్థాయినుండి పనిచేసుకుంటూ రావడం కంటే, రాజకీయ ఎత్తుగడలపైన సంజీవరెడ్డిగారికి విశ్వాసమున్నట్లు ఆయనకు సన్నిహితులుగా వున్నవారిద్వారా తెలుస్తున్నది. ఒకవిధంగా ఆయన వైఖరి సరియైనదే కావచ్చు. ఆంధ్రలో మొదటినుంచి రాజకీయాలన్నీ అధికారంతో కూడినవే. ఎవరు అధికారంలోవుంటే అంతా వారి చుట్టూ చేరుతారు. మద్రాసులో కామరాజ్ కి వలె, గుజరాత్ లో మొరార్జీ భాయికివలె, ఏ ఒక్క నాయకునికీ, వ్యక్తిగతమైన అనుచర వర్గం చెప్పుకోదగ్గట్టుగాలేదు. అధికారంలో నున్నవారు వైతొలగే అవకాశం ఏమాత్రం కనిపించినా, అనుచర వర్గం నాయకత్వాన్ని వెంటనే వదిలేస్తుంది. కాని ఇప్పటి నాయకత్వం వైతొలగేవరకు నిరీక్షించ దలచుకుంటే సంజీవరెడ్డిగారు చిరకాలం వేచివుండవలసి వస్తుందేమో.

వచ్చే ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, సిండికేట్ కాంగ్రెస్ రెండూకూడా బాగా దెబ్బతినడం తథ్యం. అప్పుడు మళ్ళీ ఉభయవర్గాలూ ఏకం కాక తప్పదన్న నమ్మకంకూడా సంజీవరెడ్డిగారి కున్నట్లు తెలుస్తున్నది.

★ ★ ★

తెలంగాణా ప్రజాసమితి రాజకీయ పార్టీగా రూపొందడానికే నిశ్చయించు కుంది. ఈ విషయం కొండా లక్ష్మణ్ బాపూజీకి, వి. బి. రాజు ప్రభృతులకు యిష్టంగాలేదు. ఇప్పటి సూచనలప్రకారం, కొండా లక్ష్మణ్‌గారు తమ అనుచరులతో కాంగ్రెసులో చేరిపోవడంఖాయమని తెలుస్తున్నది. ఇది ఎప్పుడు ఎలా అనేదిఇప్పుడే చెప్పలేము.

ప్రజాసమితివారు డాక్టరు చెన్నారెడ్డి నాయకత్వాన పెద్దపెట్టున సత్యాగ్రహం చేర్పించే ఉద్యమాన్ని తలపెట్టారు. ఆగస్టు 15న ప్రారంభమై ఈసంవత్సరం ఆఖరుదాకా కొనసాగుతుంది. ఆతరువాత జరిగే మహాసభలో ప్రజాసమితిపార్టీ అవతరణ జరుగుతుంది. అప్పటికి వీరి రాజకీయార్థిక ఆశయాలుకూడా నిర్దుష్టరూపం దాల్చుతాయి. అఖిలపక్షాలైన రాజకీయవర్గాలనుబట్టి ప్రధానమంత్రికివేమాత్రం యిష్టంగాలేదు.

**మా హైదరాబాదు విలేఖరి**

ఆమె చొరవతీసుకుంటే పరిస్థితి మారుతుందని ఆశించేవారు యింకా లేకపోలేదు. కాని రాను రాను మార్పు దుస్తరమవు

—తరువాయి 8 వ పేజీలో



రెండు కాంగ్రెస్‌లు ఎన్నికలానంతరమైనా ఏకంకాక తప్పదని ఆలోచనా?

## అన్న పున్నతికి తమ్ముని ఆనందం



తమందరి పున్నతికి కారకుడైన శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి నాలిసారిగా ఒక పదవిని పొందడం వారి సోదరులలో, అల్లుళ్లలో హర్షోత్సాహాలను కల్గించింది. ఆ ఆనందానికి చిహ్నమే రామచంద్రారెడ్డిగారి తమ్ముడు శ్రీ శ్రీనివాసులురెడ్డి జులై 30 తేది సికిందరాబాదు క్లబ్‌లో చేసిన అభినందనవిందు. ఇలాంటి కార్యక్రమాలకు ఆ క్లబ్బు దొరకడమే గొప్ప అంటారు; ఆ విందుకు వచ్చినవారిలో చిన్న చితుకలేరు – అందరూ గొప్పవాళ్ళే. అందువల్లే అది గొప్ప విందైంది. విందు అనంతరం నిలువెత్తు పన్నీరుమాలలతోవున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి. కుడివైపు చివర శ్రీ శ్రీనివాసులురెడ్డి, ఎడమవైపు శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి.

మీ అభిమాన

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు

అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూము

ట్రంకురోడ్డు (ఫోన్: 990) నెల్లూరు.

మీ అభిరుచులకు, క్రొత్త డిజైన్లకు

ఎల్లప్పుడు ఆహ్వానితులు

నెల్లూరు పట్టణములో మిల్లువారిచే అనుమతిపొందిన ఏకైకషాపు.

మీ సహృదయ సహకారములతో

అనుమతిపొందిన

మీ అభిమాన

తొండెపు బ్రదర్సు.

విజె ఎంటర్‌ప్రైజెస్

ట్రంకురోడ్డు – నెల్లూరు

(సెంట్రల్ క్రైమ్‌బ్రాంచి ప్రక్కన)

నాణ్యతకు, భద్రతకు, మన్నికకు

స్టీలు బీరువాలు, కుర్చీలు

కప్‌బోర్డ్సు వగైరా అన్నిరకాల ఫర్నిచర్

లభ్యమగును

—— తయారుచేయువారు ——

విజయలక్ష్మి ఇండస్ట్రీస్,

ఇండస్ట్రియల్ ఎస్టేట్ – నెల్లూరు-3.

